ప్రజాశక్తి

గురువారం 12 అక్టోబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, చిత్రంలో వై.నరసింహారావు, రఘు తదితరులు

భారాలకు వ్యతిరేకంగా

ప్రజా ఉద్యమం ఉధృతం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు
- గన్నవరం నియోజకవర్గ 'ప్రజా రక్షణ భేరి యాత్ర' ప్రారంభం

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై మోపుతున్న విపరీతమైన భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన బుధవారం కృష్ణాజిల్లా హనుమాన్‌జంక్షన్లో గన్నవరం నియోజకవర్గ 'ప్రజా రక్షణ భేరి యాత్ర' ప్రారంభమైంది. ఈనెల 16వ తేదీ వరకు నియోజకవర్గంలో జరిగే ఈ బైక్ ర్యాలీని వై.వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. బుధ, గురువారాల్లో బాపులపాడు మండలంలో యాత్ర సాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ (మిగతా 6లో)

శనగపాడు ఛానల్‌పై శీతకన్ను



నందిగామ మండలం అనాసాగరంలో ఎండుతున్న మాగాణి పంటలు; పొక్లయినర్‌తో ఛానల్‌కు మరమ్మతులు చేస్తున్న దశ్యం (అంతర్‌చిత్రం)

- 130 ఏళ్ల చరిత్ర...ఆధునీకరణకు నోచని చరిత
- గండ్లు పూడ్చని అధికారులు
- సాగునీరందక ఎండిపోతున్న పంటలు

ప్రజాశక్తి - నందిగామ : ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలం అన్నాసాగరం శనగపాడు గ్రామాల పరిధిలో శనగపాడు సప్లయి ఛానల్ ద్వారా నీరు అందకపోవడంతో మాగాని పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత నెలలో మునేరుకు వరద ఉధతి పోటెత్తడంతో శనగపాడు సప్లై ఛానల్ వద్ద ఇసుక మేట వేసింది. ఈ నేపథ్యంలో ఈ ఛానల్ చివరి భూములకు సాగునీరందకుండా పోయింది. శనగపాడు సప్లై ఛానల్ పరిధిలో 2 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం ఉంది. ఈఏడాది 1200 ఎకరాలను రైతులు సాగు చేస్తున్నారు. దీని పరిధిలో రైతులు సాగుచేస్తున్న పత్తి, మిర్చి, మాగాణి పంట పొలాలకు సాగునీరు అందటం లేదు. ముఖ్యంగా మాగాణి పూర్తిగా ఎండిపోయింది. నెల రోజుల నుండి వర్షం పడకపోవడంతో మాగాణి పంటలు పూర్తిగా నెర్రలిచ్చాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా 130 సంవత్సరాల చరిత్ర ఉన్న శనగపాడు సప్లయ్ ఛానల్ ఆధునీకరణకు నేచుకోవటం లేదు. మునేరు వరద ఉధతికి పూర్తిగా మేట వేయటం, కట్టలు తెగతుండటం, పిచ్చి మొక్కలు పెరిగి దిగువకు నీరు రాక చివరి భూములకు సాగునీరు అందక పంటలు (మిగతా 6లో)

మాగాని పంటలు ఎండిపోతున్నాయి

చలమల కృష్ణ, రైతు, అనాసాగరం

గత నెల రోజుల నుండి వర్షాల్లేవు. మునేరు వరద ఉధతి వల్ల శనగపాడు సప్లై ఛానల్‌కు గండ్లు పడడంతో దిగవకు నీరు రావడంలేదు. దీంతో పంట పొలాలు నెర్రెలిచ్చి బీడు భూములుగా మారుతున్నాయి. పాలకులు, అధికారులు రైతుల గురించి పట్టించుకోవడం లేదు.

రూ.25 వేలు పెట్టుబడి పెట్టా

చలమల కొండ, రైతు, అనాసాగరం

ఈ ఏడాది శనగపాడు సప్లై ఛానల్ కింద సాగునీరు రాలేదు. దీంతో మేము ఎకరానికి రూ.25 వేల వరకు పెట్టిన పెట్టుబడి నష్టపోయాం.

శ్రద్ధాంజలి

జననం : 15-7-1953

మరణం : 2-10-2023

కీ॥శే॥ కొత్తగుండ్ల వెంకటమూర్తి నాగేశ్వరరావు గారు
(చిట్టిబాబు గారు)
Ex. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
Ex. PACS అధ్యక్షులు, Ex. MPTC, గంపలగూడెం

మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, మాకు ఆదర్శమూర్తిగా నిలిచిన మీరు మా నుండి భౌతికంగా దూరమవడం మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : కొత్తగుండ్ల రమ పార్వతి
కుమారులు - కోడళ్ళు
కొత్తగుండ్ల కళ్యాణ్ కళాధర్ - స్రవంతి
కొత్తగుండ్ల భరత కళాసామ్రాట్ - వసుధ
మనుమలు : యువన్ అగస్త్య, ఆద్విక్
మనుమరాలు : ఐశ్వర్య

పెద్దకర్మ : 12-10-2023 గురువారం గంపలగూడెంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.



రైటప్: పనులను పరిశీలిస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, విఎంసి కమిషనర్ దినకర్ తదితరులు

నవంబరు 26న అంబేద్కర్ స్మృతివనం ప్రారంభం : శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ : నగరం నడిబొడ్డున ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని భారత రాజ్యాంగ ముసాయిదా ప్రతుల ఆమోదం రోజైన నవంబర్ 26న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తారని రాష్ట్ర మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి తెలిపారు. స్థానిక స్వరాజ్ మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మతి వనం నిర్మాణ పనులను బుధవారం ఆమె బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎం.డీ. బి.రాజశేఖర్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పరిశీలించారు.

చూడ చక్కగా..

- అలరించిన శాస్త్రీయ నృత్యాలు
- ప్రత్యేక ప్రదర్శనగా 'నవదుర్గ'
- ఘనంగా ముగిసిన దసరా సాంస్కృతికోత్సవాలు

నలంద విద్యానికేతన్ విద్యార్థులు ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్; నవ దుర్గ ప్రదర్శన (కింద)

గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న దసరా సాంస్కృతికోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ముగిశాయి. రెండో రోజు బుధవారం నగరంలోని ఎంబివికె ఆడిటోరియంలో జరిగిన శాస్త్రీయ నృత్యాలు ఆహుతులను అలరించాయి. వివిధ నృత్య అకాడమిలు, సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. అంతకుముందు 'ఆధునిక నవదుర్గ' పేరుతో విద్యార్థులు చేసిన ప్రత్యేక కార్యక్రమం ఉత్సవాలకే హైలెట్‌గా నిలిచింది. చివరి రోజున 8 సంస్థల నుండి శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమానికి సెర్ప్ సిఇఒ ఎమ్‌డి.ఇంతియాజ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందచేశారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ 8వ పేజీల్లో)

చివరి భూములకూ నీరివ్వాలి

ప్రజాశక్తి- నందిగామ : శనగపాడు, అనాసాగరం, నందిగామ మాగాణి భూములకు సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలకు తక్షణమే శనగపాడు సప్లై ఛానల్ ద్వారా నీరు విడుదల చేయాలని కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం నందిగామ మండలం అనాసాగరం, శనగపాడు, నందిగామ గ్రామాల పరిధిలో నీరు లేక ఎండిపోతున్న మాగాణి, పత్తి, మిర్చి పంట పొలాలను రైతు సంఘం నాయకులు పరిశీలించి రైతులతో కలిసి నిరసన తెలిపారు. నెల రోజులుగా శనగపాడు సప్లై ఛానల్ ద్వారా చివర భూములకు సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. మున్నేరు శనగపాడు సప్లై ఛానల్ పరిధిలో సుమారు 2000 ఎకరాలు సాగు విస్తీర్ణం ఉండగా రైతులు 1200 ఎకరాల్లో ఈ ఏడాది పత్తి, మిర్చి, మాగాణి పంటలు సాగు చేసుకుంటున్నారు. నందిగామ అనాసాగరం గ్రామాల పరిధిలో సుమారు 600 ఎకరాలకు పైగా చివర భూములకు నీరు అందటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కట్టారపు గోపాల్, రైతు సంఘాల నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు, వాసు, చలమల కొండ, కష్ణ, పలువురు రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతులు

శనగపాడు సప్లై ఛానల్ శాశ్వత ప్రాతిపదికన ఆధునీకరించాలి : కౌలు రైతు సంఘం

శనగపాడు సప్లై ఛానల్ ఆధునికరించి తక్షణమే అనాసాగరం, నందిగామ చివరి భూములకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనగపాడు సప్లై ఛానల్ వద్ద బుధవారం జరుగుతున్న పనులను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. శనగపాడు సప్లై ఛానల్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేట తొలగింపు పనులను పరిశీలించారు. పనులు దగ్గరుండి చేయిస్తున్న నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ మస్తాన్ నందిగామ సొసైటీ అధ్యక్షులు పాములపాటి రమేష్ తో రైతు సంఘం నాయకులు మాట్లాడారు. పనులు త్వరతగతిన పూర్తిచేసి చివరి భూముల వరకు సాగునీరు అందించాలని సూచించారు.

రక్షిత తాగునీరే లక్ష్యం

నీటిని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : కలుషిత నీటికి ఆస్కారం లేకుండా.. రక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నందిగామ ఎంఎల్ఎ మొండి తోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. బుధవారం గుడిమెట్ల ఎత్తిపోతల పథకం పంపు హౌజ్‌ను నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పరిశీలించారు. తాగునీరు రంగు మారి వస్తున్నాయని ఎంఎల్ఎ దష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. సరఫరా అవుతున్న మంచినీటిని తాగి, నీటి నాణ్యతను పరిశీలించారు. అక్కడక్కడ వాటర్ పైపు లైన్లు లీకేజీలు వస్తున్నాయని గ్రామస్తులు తెలపడంతో.. వెంటనే వాటిని సరిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

సిపికి లారీ ఓనర్ల వినతి

సిపికి వినతిపత్రం ఇస్తున్న లారీ ఓనర్స్

విజయవాడ : దేశం నలు మూలల నుంచి విజయవాడ వచ్చే రవాణా వాహనాలు విజయవాడ నగరం నుండి పగటి వేళల్లో బయటకు వెళ్ళకుండా విధించిన ట్రాఫిక్ ఆంక్షలు సడలించాలని, ముఖ్యంగా ఇన్నర్ రింగ్ రోడ్, వై.వి.రావు ఎస్టేట్, చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్, ఐరన్ యార్డు మీదుగా గొల్లపూడి నుండి గూడ్స్ వాహనాలు బయటకు వెళ్ళడానికి అనుమతించాలని కోరుతూ విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటాను బుధవారం కలిసి కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి, ప్రధానకార్యదర్శి గోపిశెట్టి వీరవెంకయ్య, కార్యదర్శులు ఆళ్ల వెంకటేశ్వరరావు, వత్సవాయి కష్ణంరాజు, విజయవాడ ట్రైలర్స్ అసోసియేషన్ కార్యదర్శి సూరపనేని సురేష్, సభ్యులు వినతిపత్రం సమర్పించారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని కాకతీయ– అపోలో విద్యాసంస్థల్లో తుర్లపాడు గ్రామానికి చెందిన దర్శి వెంకట మణికంఠ అతని తమ్ముడు దర్శి శ్రీనాథ్, 7వ, 2వ తరగతులలో చదువుతున్నారు. ఈ పిల్లల తల్లిన ఈశ్వరమ్మ గత నెల అనగా ఆగష్టు 6వ తేదీన కిడ్నీల సమస్యతో చనిపోయారు. ఈమె చనిపోయిన 3వ రోజున పిల్లల తండ్రి వీర్రాజు కూడా గుండెపోటుతో చనిపోయింది. దీంతో వీరి బాధ్యత పిల్లల అమ్మమ్మ పెరుగు తిరుపతమ్మ అనే వద్ధురాలిపై పడింది. ఈ విషయం తెలిసిన స్కూలు యాజమాన్యం ఉచిత విద్యను అందిస్తుండగా, ఉపాధ్యాయులైన తాటి కిషోర్, నర్వ రామలింగమూర్తిల సహాయ సహకారాలతో రూ.లక్ష కలెక్ట్ చేసి పిల్లల పేరుతో ఫిక్స్ డిపాజిట్లను, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మరొక రూ.లక్ష కష్ణాజిల్లా సహకార బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈమొత్తం బాండ్లను వారి కుటుంబానికి కాపా రవీంద్రనాథ్ బుధవారం అందజేశారు. వీరి పరిస్థితి తెలుసుకుని ఖర్చుల నిమిత్తం నెలకు రూ.5 వేలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాతను అభినందించారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఆకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : రాష్ట్ర విద్యుత్ ,అటవీ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం మంత్రి పెద్దిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనను హైదరాబాదులోని నివాసంలో కలిసిన ఆకుల శ్రీనివాస్ మంత్రికి దుర్గగుడి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి శాలువా, పూలబొకేతో సత్కరించారు.

గ్రూప్ థియరీపై సదస్సు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మ్యాథ్స్ విభాగం, ఐ క్యూ ఎసి ఆధ్వర్యంలో గ్రూప్ థియరీ అనే అంశంపై ఒకరోజు జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ఇ.రవి మాట్లాడుతూ మానవుడు కనుగొన్న అద్భుత ఆవిష్కరణలో అంకెలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు.

ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎన్నికైన షేక్ ఖాజా, ఎమ్మెల్సీ రూహుల్లాని చిట్టి నగర్ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. చిట్టినగర్ "ఈద్గా" ప్రెసిడెంట్ సయ్యద్ ఖాజ, కమిటీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్‌గా చారిత్రాత్మక విజయం సాధించిన జనాబ్ షేక్ ఖాజని, ఎమ్మెల్సీ రూహుల్లాని సన్మానించారు. అనంతరం అతిధుల చేతుల మీదుగా ఈద్గా కమిటీ ద్వారా స్థానిక ప్రజలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ ఖాజ మాట్లాడుతూ "ఈద్గా" అభివద్ధికి తన పూర్తి సహాయ సాహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు అత్తులూరి పెద్దబాబు, డివిజన్ ప్రెసిడెంట్, వైసీపీ నాయకులు మరియు ఈద్గా కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

షేక్ ఖాజా, ఎమ్మెల్సీ రుహుల్లాను సత్కరిస్తున్న దృశ్యం

పలు రూపాల్లో నిరసన

ప్రజాశక్తి - మైలవరం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ బాబుతో నేను అంటూ మైలవరంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 29వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **నందిగామ :** పట్టణంలోని రైతు పేట డౌన్ 8వ వార్డులో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు ఇంటింటికి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కంచికచర్లలో టిడిపి నాయకులు నల్ల బెలూన్లు ఎగురవేస్తూ నిరసన తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి, నిల్వ బెలూన్లు ఎగురవేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమా వెంకట్రావు, తాడపనేని లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఆరోగ్య సురక్ష శిబిరాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల మండలం పరిటాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపిడిఒ కె.శిల్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, సర్పంచ్ యద్దనపూడి ఆనందం జ్యోత్స్న, కార్యదర్శి మీర్జావలి, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, సొసైటీ అధ్యక్షుడు మాగంటి వినయ్, నాయకులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** గ్రామాల్లో పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత అని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అనుముల లంక గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రాంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు. ఎంపిపి శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి శామ్యూల్, గ్రామ సర్పంచ్ ధనికొండ దీప్తి,గౌరసానికమల, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

వీరులపాడు : పెద్దాపురం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ప్రారంభించారు. **వన్‌టౌన్ :** మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ హాల్ ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధువారం జరిగింది. ఈ శిబిరం 116, 117, 118 సచివాలయాల పరిధిలో జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని మేయర్ రాయన భాగ్యలక్ష్మి పరిశీలిస్తూ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, జోనల్ కమిషనర్ సర్కిల్– 1 డా.రవిచంద్, శానిటరీ సూపర్వైజర్స్, సచివాలయం కన్వీనర్లు, గహ సారథులు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

కళాకారుల కార్డులజారీ నిరంతరం కొనసాగాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: డప్పు కళాకారులతోపాటు వివిధ కళా రంగాల్లో సేవలందిస్తున్న కళాకారుల గుర్తింపు కార్డుల జారీ నిరంతర చర్యగా ఉండాలని డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కార్డులు జారీకి ఆర్జీ తుది గడువు రేపటితో ముగుస్తుందని చేసిన ప్రకటనకు కుటుంబరావు స్పందించారు. ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ కోరారు.

గురుకుల విద్యాలయం సందర్శన

ప్రజాశక్తి - తిరువూరు : బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల కష్ణా జిల్లా సమన్వయ అధికారిణి (డిసిఓ) బి.సుమిత్రాదేవి ఆధ్వర్యంలో 8 మంది సభ్యుల బందం తిరువూరు సాఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని బుధవారం సందర్శించారు. విద్యాయలయంలోని తరగతి గదులను, వసతి గదులను, పరిశీలించారు. ఈ సందర్భగా డిసిఓ విద్యాలయం నిర్వహణ పనితీరు పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. సమగ్ర పర్యవేక్షణ నిమిత్తం విద్యాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు.

శ్యామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆర్టిస్ట్ శ్యామ్‌కు నివాళి

విజయవాడ : మొగల్రాజపురం ప్రముఖ ఆర్టిస్ట్ అర్జున్ ఆర్ట్స్ చింతలపాటి సోమయ్య (శ్యామ్) ఆదరణ కూడిక బుధవారం నిర్వహించారు. కెవిపిఎస్ విజయవాడ నగర కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్ శ్యామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్యామ్ ఆకస్మిక మృతి బాధాకరమన్నారు. ఆరోగ్య భీమా, కార్మిక భీమా సౌకర్యాలు వెంటనే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డానియేలు, విజయ్, కిరణ్, రాజేష్, నాగరాజు, జాక్సన్, రత్న, కుటుంబ సభ్యులు మోజెస్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్"లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు అన్నామణి మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సాహించడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తమ సంస్థ ద్వారా బాలబాలికలు ఉచితంగా విద్యా సంబంధ శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని బుధవారం అన్నవరం పాఠశాల బాలికలు ఉపాధ్యాయినీల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల నుండి గ్రామంలో సామాజిక ప్రయోజన వేదిక వరకు 'బేటీ బచాఓ, బేటీ పడావో', 'అమ్మాయి చదువు –అవనికే వెలుగు', 'ఎడ్యుకేట్ ఎవ్విరి గర్ల్' అంటూ మూడు భాషల్లో నినదించారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయిని సామాజిక ప్రయోజన వేదిక లో బాలికల యొక్క ఉన్నతిని బాలికలకు వివరించగా, తెలుగు ఉపాధ్యాయినీ చల్లా శ్రీదేవి చదువుకుంటే బాలికల భవిష్యత్ ఎలా ఉంటుందో తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయిని పుష్పవల్లి ఆంగ్లంలో నినదించారు. కార్యక్రమం ఆసాంతం పాఠశాల విద్య ఆడపిల్లలే నిర్వహించుకోవడం విశేషం. కార్యక్రమంలో లక్ష్మీ, జ్ఞానేశ్వరి, గహిణులు పుట్టపాక రమణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఫార్మాసిస్టులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఫార్మాసిస్టులను రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.32 ఇవ్వాలని ఔట్ సోర్సింగ్ ఫార్మాసిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కటారపు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 మంది ఔట్ సోర్సింగ్ ఫార్మాసిస్టులు ఉన్నారని, తమకు జూనియర్ ఫార్మాసిస్టుల కంటే తక్కువ వేతనం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చాలీ చాలని వేతనంతో కుటుంబం గడుపుకోవటం కష్టసాధ్యంగా ఉందన్నారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ స్పందించి తమ సమస్యలు ముఖ్య మంత్రి దష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

చెత్త తరలింపుపై చర్యలు శూన్యం

గన్నవరం-ఆగిరిపల్లి రహదారిని కమ్మేస్తున్న పొగ

రోడ్డును కమ్మేసిన పొగ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చెప్పి 15 రోజులవుతున్న ఇంతవరకు ఆగిరిపల్లి రోడ్డులోని చెత్త తరలింపుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ప్రధాన రహదారి పొగతో కూడిన కారు మేఘాలు కమ్ముకోవడంతో వాహనదారులు ఇబ్బందులు గురవుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డులో మంగళవారం పొగ మేఘాలు కనిపించాయి. ఇదేంటి అనుకుంటున్నారా అమరావతికి కూత వేటు దూరంలో ఉన్న కృష్ణాజిల్లా గన్నవరంలో ఈ మేఘాలు. గన్నవరం నుంచి ఆగిరిపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వల్ల రహదారి కాస్త నరకప్రాయంగా మారింది. గన్నవరం మేజర్ పంచాయతీ కావడంతో వ్యర్థాలను వేసేందుకు ఎక్కడ స్థలం లేక ఈ ప్రధాన రహదారి ఇరువైపులా వేయటం వాటికి నిప్పు అంటిచడంతో బస్సుల్లో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, అలాగే పంట పొలాలకు వెళ్లే రైతులు సామాన్యులు సైతం పొగలో వెళ్లలేక నరకయాత్రన పడుతున్నారు. గన్నవరంలోని వ్యర్థాలకి డంపింగ్ యార్డ్ సుమారు 2కోట్ల రూపాయలు విడుదలైన నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో ఈ దుస్థితి దాపురించింది. వాహనదారులు మాట్లాడుతూ ప్రతిరోజు రోడ్డు వెంట వెళ్లాలంటే నరకం కనబడుతుందని వారు వాపుతున్నారు.అంతేకాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ జిల్లా అధికారులు రంగంలోకి దిగి చెత్త డంపింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుని ప్రజలను ఆరోగ్యం నుంచి రక్షించాలని కోరుతున్నారు.

'దోమల నివారణకు చర్యలు తీసుకోండి'

ప్రజాశక్తి-ఉయ్యూరు

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేపీ సారథిని ప్రజలుకోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక 8వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. దోమల మోత, కరెంటు కోతతో రాత్రులు నిద్రలేకుండా పోతుందని, అనారోగ్యాల పాలై ఆసుపత్రుల చుట్టూ తిరగలేకపోతున్నామని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. దోమల నివారణకు వెంటనే ఫాగింగ్ చేయించి ఇతర నివారణ చర్యలు చేపట్టాలని నగరపంచాయతీ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు.

'కోడూరులో సమస్యలు పరిష్కరించండి'

ప్రజాశక్తి-కోడూరు

గత నెల రోజుల క్రితం కోడూరులో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఇచ్చిన అర్జీలు ఇప్పటికి పరిష్కారం కాలేదని కోడూరు మండల తెలుగు యువత అధ్యక్షులు కూరాకుల శివప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కోడూరులో మీడియాతో మాట్లాడుతూ కోడూరు మండలం మాచవరంలో పంట కాలువ రోడ్డు, సత్రం రోడ్డు నిర్మాణం కాలేదన్నారు. మాచవరం యూపీ స్కూలులో నూతన భవనం నిర్మాణానికి వచ్చిన గ్రాంట్ రూ.13 లక్షలు నిధులు వెనక్కు వెళ్లినట్లు తెలిపారు. పాత భవనం పడేయటంతో విద్యార్థులు రేకుల షెడ్డులో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణమే గ్రాంట్ తెచ్చి స్కూల్ భవనం, రోడ్డు నిర్మించాలని కోరారు. నివేశన స్థలాల లేఅవుట్ మెరక చేయకపోవటంతో గృహ నిర్మాణాలు జరగట్లేదన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

కిరణ్మయి నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్

హైకోర్టు న్యాయమూర్తిగా మండవ కిరణ్మయి నియామకంతో బాపులపాడు మండలం ఓగిరాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సుప్రీంకోర్టు రాష్ట్ర హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో మండవ కిరణ్మయి పేరు ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కిరణ్మయి తాత మండవ బసవయ్య, ఆమె తండ్రి మండవ రామలింగేశ్వరరావు స్వగ్రామం ఓగిరాల. వ్యాపార లావాదేవీలు నిమిత్తం రామలింగేశ్వర రావు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.

గృహాల నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): పామర్రు ప్రజల కోసం శివారు ప్రాంతంలో జగనన్న లేఅవుట్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్‌తో కలిసి బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 490 మంది లబ్దిదారుల కోసం జగనన్న లేఅవుట్ నిర్మించాల్సి ఉందని, ఇప్పటికే 20 ఎకరాలు సేకరించామని, అది సరిపోనందున మరో 18 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వారు పామర్రులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ రోగులకు కావలసిన వసతుల గురించి వారు వైద్యులతో చర్చించారు. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య కేంద్రంగా మారిందని వచ్చే రోగుల కోసం ఐదారు ఓపి గదులను కేంద్రం ఆవరణలో నిర్మించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ పర్యటనలో తహశీల్దారు భరత్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జడ్పిటిసి స్వరూపరాణి, డిఎల్‌డివో నాంచారావు పాల్గొన్నారు.

పేదలకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ: వరల్డ్ పవనిజం డే పురస్కరించుకుని జనసేన నాయకుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కె) అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న యాచకులకు, పేదలకు భోజనం, ఆహారం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, మట్టా జగదీష్, శివ, చరణ్, తేజ్, కిరణ్, దివిలి సురేష్, చరణ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఆరోగ్య సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం పామర్రులోని గ్రామ సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నమోదు కేంద్రం, కేసు షీటు, ప్రయోగ పరీక్షలు, వైద్యుల కేటాయింపు, ఆరోగ్యశ్రీ, మందుల పంపిణీ విభాగాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. అంతేకాకుండా ప్రత్యేక వైద్య నిపుణులను ఏర్పాటు చేసి వారి ద్వారా వైద్య సేవలు అందిస్తోందన్నారు. పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్యం అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, జడ్పిటిసి స్వరూప రాణి, తహసిల్దార్ భరత్ రెడ్డి, డీఎంహెచ్ఓ గీతాబాయి, ఎంపీడీవో రామకృష్ణ, డిఎల్‌డిఓ నాంచారావు, సర్పంచ్ కస్తూరి పాల్గొన్నారు. **బంటుమిల్లి:** మల్లేశ్వరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జోగి రాజీవ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్నబాబు, మండల అధ్యక్షులు సుజ్ఞానం మహేష్, మల్లిశెట్టి రాజబాబు, కందుల నాగేశ్వరావు, తిరుమని శ్రీనివాసరావు, పాలడుగు బాబురావు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదల చెంతకు వైద్య సేవలు అందించాలనేది సిఎం జగన్ ఆశయమని ఎంపీపీ తుంగల సుమతి దేవి తెలిపారు. అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని మూడవ సచివాలయం ప్రాంతంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో మరియాదేవి అధ్యక్షతన నిర్వహించారు. వైద్యులు రాహుల్ ప్రభాకర్, జయసుధ, గౌతమ్‌కుమార్, జ్యోతిర్మయి రోగులకు వైద్యసేవలందించారు. **ఘంటసాల:** తెలుగురావుపాలెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ వేమూరి రజనీకుమారి, జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, తెలుగురావుపాలెం, అచ్చెమ్ పాలెం సర్పంచులు రాచూరి ప్రసాద్ బాబు, గాజుల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** లంకపల్లి పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని లంకపల్లి గ్రామ సర్పంచ్ వేమూరి రత్నకుమారి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విటల్ పాల్, పమిడిముక్కల జెడ్పిటిసి ఏనుగ వెంకట రమణకుమారి, శ్రీరంగపురం గ్రామ సర్పంచ్ దిమ్మెట పద్మావతి, యలమంచిలి గణేష్‌రెడ్డి పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరు 3వ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కోడూరు గ్రామ సర్పంచ్ వెన్నా షైనీ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీపి ఎన్ శ్రీనివాసరావు, జడ్పిటిసి యాదవరెడ్డి, వెంకట సత్యనారాయణ, ఎంపిపి కొండవీటి వెంకట కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్‌జంక్షన్:** బాపులపాడు2 ఇందిరానగర్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కమలా కిరణ్, ఎంపీటీసీ నూకల లక్ష్మి, రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ, ఎంపీపీ ఎర్రగొల్ల నగేష్, జడ్పిటిసి గంగాభవాని పాల్గొన్నారు. 731 మంది వైద్య సేవలు పొందారు.

పామర్రులో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

బంటుమిల్లిలో...

నేటి నుంచి అండర్-19 వన్డే క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఆధ్వర్యంలో గురువారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్న మంగళగిరి ఏసీఏ స్టేడియం, మూలపాడులోని డీవీఆర్, సీపీ స్టేడియంలలో క్రికెట్ సందడి నెలకొననుంది. 'వినూ మాన్కడ్ ట్రోఫీ కోసం బీసీసీఐ అండర్-19 అంతర్ రాష్ట్ర వన్డే టోర్నీ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. టోర్నమెంట్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు, క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ఏసీఏ జాయింట్ సెక్రెటరీ శ్రీ ఏ.రాకేష్, సెంట్రల్ జోన్ అకాడమీ చైర్మన్ శ్రీ కె.వి.పురుషోత్తం ఆయా మైదానాను పరిశీలించి ఎప్పటికప్పుడు సిబ్బందికి తగు సూచనలు చేస్తున్నారు. ఈ గ్రూప్‌లో ఉన్న ఢిల్లీ, మహారాష్ట్ర, బెంగాల్, మేఘాలయ, హైదరాబాద్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి.

ఉరుసు మహోత్సవాలు

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్రగడ గ్రామ శివారు లక్ష్మీపురం గ్రామంలో హజరత్ కరీముల్లా షా ఖాదర్ దర్గాలో బాబా ఉరుసు (గంధం) మహోత్సవాలను బుధవారం ముస్లిం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం దర్గా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ సర్దార్ కరిముల్లా, షేక్ అన్వర్ బాషా, షేక్ అజీజ్, ఎస్.కె రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రాజమండ్రికి చెందిన గొలుగూరి సూర్యనారాయణరెడ్డి, భారతి దంపతులు దివ్య, లక్ష్మీరెడ్డి, మోహన్ విష్ణువు, రోహిత్ రెడ్డి పేర్లు మీద నిత్యాన్నదాన పథకానికి రూ.55,555 విరాళంగా దేవస్థానం ఆలయ సిబ్బంది బర్మా ప్రసాద్‌కు అందజేశారు.

దొంతు చిన్నాకు పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో బుధవారం గన్నవరంలోని ఆయన స్వగృహంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర తదితరులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఘంటా వాసు, బొమ్మదేవర సత్యనారాయణ, ఏలూరు ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సైడ్‌వాల్ నిర్మించాలని వినతి

విస్సన్నపేట : విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారికి ఇరుపక్కలా సైడ్ వాల్ నిర్మించి, గ్రావెల్‌ను పటిష్ట పరచాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఎండిఓ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ విస్సన్నపేట బస్టాండ్ పక్క నుండి చింతకుంటకు, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రోడ్డుకు సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేశారని, ఆ రోడ్డుకు ఇరుపక్కలా సైడ్ వాల్ నిర్మించాలని కోరారు. అలాగే సైడ్ వాల్‌కు సిమెంట్ రోడ్డుకి మధ్య గ్రావెల్ మట్టితో పటిష్టం చేయాలన్నారు. బస్టాండ్ వద్ద చెరువు వరద ప్రవాహం చింతకుంటపై ఉంటుందని, గతంలో ఎన్నో సందర్భాల్లో ఇళ్ల ముంపునకు గురయ్యాయని తెలిపారు. సైడ్ వాల్ నిర్మించి మట్టితో పటిష్ట పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, కె.ధనలక్ష్మి పాల్గొన్నారు.

శాన్వికి అభినందన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: ప్రధానమంత్రి నుండి బొమ్ములూరుకు చెందిన కాటూరు శాన్వి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామ సర్పంచ్ కాట్రూరు విజయభాస్కర్ కుమార్తె శాన్వి జులైలో నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చాటడంతో పీఎంఓ కార్యాలయం నుండి ప్రశంసాపత్రం, సర్టిఫికెటు బుధవారం అందుకున్నారు. సంపన్న భారతదేశం కోసం బానిసత్వం నుండి విముక్తి, మన వారసత్వం పట్ల గర్వం, కర్తవ్యానికి అత్యంత ప్రాధాన్యం అనే అంశాల్లో కాటూరు శాన్వి ఆలోచనా విధానం అత్యంత అభినందనీయమని ప్రశంసాపత్రంలో పేర్కొన్నారు.



నిరసనలో సిఐటియు నాయకులు, కార్మికులు

పని కల్పనకు చర్చలు జరపాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వే అధికారులు విజయవాడ రైల్వే స్టేషన్లో రక్షక్, పద్మావతి కాంట్రాక్టు సంస్థలు పని నుండి నిలుపుదల చేసిన కాంట్రాక్ట్ కార్మికులకు పని కల్పించేలా కార్మిక సంఘాలతో వెంటనే రైల్వే అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సి.హెచ్.సుప్రజ రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. పని కోల్పోయిన రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు నిరసన పోరాటం నేటితో 90వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బుధవారం మాస్టర్ పాయింట్ వద్ద కార్మికులు నిర్వహించిన నిరసనలో సుప్రజ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికైనా కార్మిక సంఘాలను పిలిచి పనిపోయిన కార్మికులకు పని కల్పించే విధంగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం పి గోపీచంద్, జి ఆంజనేయులు, సిఐటియు ఈస్ట్ కమిటీ వారి సహకారంతో పని కోల్పోయిన కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. వెంకటేశ్వరరావు, ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, ఈ.వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న విఒఎలు

కాలపరిమితి సర్క్యులర్‌ని రద్దు చేయాలి

విజయవాడ : వెలుగు సంస్థలో పని చేస్తున్న, విఒఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని, వెలుగు యాని మేటర్స్ యూనియన్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎ.కమల డిమాండ్ చేశారు. రాష్ట్ర పిలుపులో భాగంగా, విజయవాడ అలంకార్ సెంటర్, ధర్నా చౌక్ వద్ద, ధర్నా చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. విఒఎల ఉపాధికి నష్టదాయకమైన గ్రామ సంఘాల విలీనాన్ని ఆపాలని కోరారు. సంఘాలను విడగొట్టడం కలపటం వంటి చర్యలు సెర్ఫ్ అధికారులు చేయడం సరికాదన్నారు. దీనివలన వేలాది మంది విఒఎలు ఉపాధిని కోల్పోవలసిన పరిస్థితి వస్తుందన్నారు. రికవరీ పేరుతో వేతనాల్లో కోతలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .సి.హెచ్ శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్.సి.హెచ్. సుప్రజ పాల్గొని, సంఘీభావంగా మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఒఎ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆళ్ల ఉమాదేవి, జిల్లా అధ్యక్షురాలు ఎస్కే చాంద్ బేగం, ఎస్.కె మున్ని, లేయమ్మ, కష్ణవేణి, పద్మ, సురేష్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి - వీరులపాడు : ఇటీవల మోకాళ్ల శస్త్ర చికిత్స చేయించుకున్న అల్లూరు మాజీ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డిని ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్‌రావు బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మత్తుపదార్ధాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-విజయవాడ : పడమటలంక వల్లూరు సరోజినీదేవి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మత్తు పదార్ధాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎస్ జాకబ్ రాజు మాట్లాడుతూ... విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్ ఫ్రీ సూపర్ హీరోలుగా ఉండాలని కోరారు. మత్తు పదార్ధాల ప్రమాదం తెలిసో తెలియక మాదకద్రవ్యాలకు అలవాటు చేసుకుంటున్నారని అన్నారు.

ప్రజాపోరు పాదయాత్ర దృష్టికి పలు సమస్యలు

ఖాళీ ప్లేట్లతో ధర్నా చేస్తున్న దృశ్యం

64వ డివిజన్‌లో ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాపోరుబాట పాదయాత్ర బుధవారం (ఐదవ రోజు) ఉదయం 60వ డివిజన్ (వాంబేకాలనీ), సాయంత్రం 64వ డివిజన్ (కండ్రిక)లో జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి డివి.కృష్ణ, నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబూరావు వీధి వీధికి తిరుగుతూ...ప్రజల వద్ద నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముమ్ముందుకు సాగారు. ఈ క్రమంలో లోను కోసం బ్యాంక్‌ల్లో పెట్టిన ఇళ్ల కాగితాలను సంబంధిత అధికారులు లేవంటున్నారని, దీని వల్ల ఇళ్ల రిజిస్ట్రేషన్ నిలిచిపోయిందని వాంబేకాలనీ ఇ-బ్లాక్ వద్ద సిపిఎం నేతలతో కలిసి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. 15 రోజుల నుంచి రేషన్ ఇవ్వడం లేదని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎ-బ్లాక్ వద్ద స్థానిక ప్రజలు ఖాళీ ప్లేట్లతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వాంబే కాలనీ నుంచి దేవినగర్‌కు వెళ్లేనడక దారిని రైల్వే అధికారులు తవ్వేసిన కారణంగా పలు రూపాల్లో కష్టాలు పడుతున్నామని, వెంటనే ఆర్‌యుబి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైపుల రోడ్డు నుంచి కండ్రిక వరకు నిలిచిపోయిన ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని స్థానికులు సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నగరంలో వైరల్ ఫీవర్, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజృంభించి ఇంటికొకరిద్దరు మంచాన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాంబే కాలనీ చుట్టుప్రక్కల ఒకపక్క చెత్త డంపింగ్ యార్డ్ తో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, మరోపక్క ఖాళీగా ఉన్న డిస్నీ ల్యాండ్ స్థలంలో కబేళ తీసుకొస్తామని చెబుతున్నారని అన్నారు. దీనివల్ల ప్రజారోగ్యానికి దెబ్బ అని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ... ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. ప్రజాసమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం ప్రజాపోరుబాట పాదయాత్ర నిర్వహిస్తుందన్నారు. దీనిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీదేవి ,సెంటర్ సిటీ ప్రధాన కార్యదర్శి భూపతి రమణారావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు టి.ప్రవీణ్, కాజ సరోజ, నాయకులు ఎస్.కె పీరు సాహెబ్, వై.సుబ్బారావు, సిహెచ్.శ్రీనివాస్, పి.కష్ణమూర్తి పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకునేందుకు పోరాడాలి

మాట్లాడుతున్న సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల నేపథ్యంలో కార్మికుల హక్కులు, చట్టాలు కాపాడుకునేందుకు మనందరం కలసి కట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు తెలిపారు. సిఐటియుకి అనుబంధంగా ఉన్న అల్యూమినియం రేకు మట్నా వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ మహాసభ మోటరు హనుమంతరావు శ్రామిక భవన్లో ఎస్.అమరేంద్రరావు అధ్యక్షతన కామ్రేడ్ సరగడ రాము ప్రాంగణంలో బుధవారం జరిగింది. ఈ మహాసభ ప్రారంభ సూచకగా పిళ్ళా రాంబాబు సిఐటియు జెండా ఎగరవేశారు. అమరేంద్రరావు అధ్యక్షత వహించిన ఈ సభలో తొలుతగా కామ్రేడ్ సరగడ రాము చిత్రపటానికి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈ కాలంలో అమరులైన కార్మికులకు సంతాపాన్ని తెలియజేస్తూ బోయి దుర్గారావు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మహాసభ అమరులకు శ్రద్ధాంజలి ఘటించింది. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రేకు మట్నా యూనియన్‌కి 50 సంవత్సరాల చరిత్ర ఉందని, అత్యంత ప్రజాతంత్రంగా పనిచేస్తూ నిలబడిందని అన్నారు. రేకుమట్న యూనియన్ ప్రధాన కార్యదర్శి బోయి దుర్గారావు, రేకుమట్న యూనియన్ గౌరవ అధ్యక్షులు, 50వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ ఇప్పటి ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని పక్కన పెట్టి, కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. సిఐటియు పశ్చిమ నగర ప్రధాన కార్యదర్శి ఈ.వి నారాయణ, ముఠా వర్కర్స్ యూనియన్ పశ్చిమ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.దాసు, జి.వెంకట్రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వి.సాంబులు పాల్గొని సందేశాలిచ్చారు. ఈ మహాసభలో యూనియన్ నాయకులు పి.దుర్గారావు, కే. దుర్గారావు, జి.నాగ, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

13 మందితో నూతన కమిటీ నియామకం :

మహాసభలో 13 మందితో నూతన కమిటీ ఏర్పాటు అయ్యింది. వీరిలో ఆఫీస్ బేరర్లుగా గౌరవ అధ్యక్షులు బోయి సత్యబాబు, అధ్యక్షులుగా ఎస్.అమరేంద్రరావు, ఉపాధ్యక్షులుగా కే.దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా పి. దుర్గారావు, సహాయ కార్యదర్శిగా జి.నాగ, కోశాధికారిగా బి.రాములు ఎంపిక కాగా మిగిలిన 8 మంది కమిటీ సభ్యులుగా ఎంపిక అయ్యారు.

జెవివి ఆధ్వర్యంలో బాలికా దినోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న వెలగా శ్రీనివాస్

సిద్ధార్థ మహిళా కళాశాలలో...

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో లబ్బీపేటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాలలో బాలికా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ కె.వి.సత్యవతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్య కంటే పడిపోతుందని అది మంచి పరిణామం కాదని అన్నారు. నేడు స్త్రీలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, దాని కోసం విద్య దోహదం చేస్తుందని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి.విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు రాణించని రంగం అంటూ ఏదీ లేదని, చంద్రయాన్ ప్రయోగంలో కూడా మహిళా శాస్త్రవేత్తలు అనేక మంది ముఖ్య భూమిక పోషించారని అన్నారు. మనం ఆధునిక కాలంలో నివశిస్తూ ఉన్నా ఇంకా కొన్ని చోట్ల భ్రూణ హత్యలు జరగడం దురదృష్టకరమని అన్నారు. కళాశాల విద్యార్థినులు మానవహారంగా ఏర్పడి 'ఆడపిల్ల దేశానికి గర్వకారణం' అంటూ పోస్టర్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కల్పన, జన విజ్ఞాన వేదిక నగర ప్రధాన కార్యదర్శి వెలగా శ్రీనివాస్, అధ్యక్షులు వి.శివ ప్రసాద్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి సుశీల పాల్గొన్నారు.

పాఠశాలల్లో ... నగరంలోని వివిధ పాఠశాలల్లో కూడా బాలికా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాయకాపురం లహరి స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు ఎ.మోహనరెడ్డి, జన విజ్ఞాన వేదిక నగర కార్యదర్శి కె.ఎస్.భాను ప్రసాద్ పాల్గొన్నారు. ఋషి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నగర ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసరావు, శ్రీరామ్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో నగర ఉపాధ్యక్షులు బి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు. కేదారేశ్వరపేట ఫ్యూచర్‌ఫాత్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నగర ఉపాధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్థరైటిస్‌తో యువకుల్లో వైకల్యం

విజయవాడ : ఆర్థరైటీస్ కారణంగా యువకుల్లో వైకల్యం ఏర్పడుతుందని కామినేని హాస్పిటల్ సీనియర్ జాయింట్ రీప్లేస్ మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ బెజవాడ పాపారావు అన్నారు. ఈ వ్యాధి సోకిన పక్షంలో చికిత్స ప్రారంభించి వ్యాధి ముదిరి వ్యక్తి కదలిక క్రమక్రమంగా తగ్గిపోతాయని అన్నారు. అలాంటి వారిలో రోజువారీ జీవితం పూర్తిగా దెబ్బతింటుందని చెప్పారు. అక్టోబర్ 12న ఆర్థరైటీస్ దినాన్ని పురస్కరించుకుని చేపట్టిన కార్యక్రమంలో మాట్లాడిన డా. పాపారావు.. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 70 కోట్ల మంది ఆర్థరైటిస్ వ్యాధితో బాధపడుతున్నాట్లు తెలిపారు. కీళ్ల వాపులు - నొప్పులు వారి జీవితాలను అతలాకుతలం చేస్తాయని చెప్పారు. సాధారణ ప్రజలలో ఆర్థరైటీస్ గురించి అవగాహన కల్పించాల్సి అవసరం ఉందని పేర్కొన్నారు. ఫిజియోథెరపీ కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. "ఆర్థరైటిస్ వెన్నెముక రుగ్మతలకు దారి తీస్తుందన్నారు. 80 నుండి 85 శాతం వెన్నునొప్పి కేసులకు నిర్దిష్ట కారణం ఉండదు. యువకులలో వైకల్యానికి ప్రధాన కారణాల్లో వెన్నునొప్పి ఒకటిగా నిలుస్తుంది" అని డాక్టర్ పాపారావు హెచ్చరిస్తున్నారు.

జెసిని కలిసిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జెసి పి సంపత్ కుమార్‌ను తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి బుధవారం కలిసి నియోజవర్గంలో నిషేధిత భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు. నిషేధిత జాబితాలో ఉన్న వినగడప (దేవాదాయ), పుట్రేల (ఉషోదయ), తెల్లదేవర పల్లి గ్రామాల్లో భూములను ఆ జాబితా నుండి తొలగించాలని తెలిపారు. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు.

మహాజన సభ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని పురపాలక సంఘంలోని మెప్మా విభాగంలో స్థానిక కాకానినగర్‌కు చెందిన ఇందిర ఎస్ఎల్ఎఫ్ మహాజన సభ బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట పురపాలక సంఘ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ మహిళలు ముందుకు వచ్చి వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

వంటనూనె వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో జరుగుతున్న రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి 10 వంట నూనె డబ్బాలు దాతలు వితరణ చేశారు. పెద్దమోదుగుపల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామపార్టీ అధ్యక్షులు కళ్యాణం నాగరాజు, గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు కల్యాణం చలంబాబు, పాలకేంద్రం అధ్యక్షులు కల్యాణం రామారావు, నాయకులు కల్యాణం మాధవరావు, తోటకూర నాగేశ్వరరావు వితరణగా అందజేశారు.

నూనె డబ్బాలు అందజేస్తున్న దాతలు

ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : ఉపాధి హామీని పటిష్టంగా అమలు పరుస్తూ, నిధులు పెంచాలని కోరుతూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ జిల్లా ఉపాధి హామీ పథకం పి.డి జె సునీతకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో అటు గ్రామాల్లో, ఇటు పట్టణాల్లో పనులు రోజు రోజుకు కుదించుకు పోతున్నా యని అన్నారు.ఇటువంటి తరుణంలో జిల్లాలోని గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని విస్తరింప చేసి, నిధులు పెంచి, అలవెన్స్‌లు, ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని కోరారు. ఉపాధి హామీ రక్షణ కోసం తమ సంఘం దేశ వ్యాప్తంగా కార్మికులను కలుపుకొని ఉద్యమిస్తుందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. అయితే స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి కష్టజీవులకు పనైనా చూపండి... తిండైనా పెట్టాలని నిర్వహించిన పోరాటాల ఫలితంగా 2005-06లో ఉపాధి హామీ పథకం గత యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. 2004 లో

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అప్పటి యుపిఎ ప్రభుత్వానికి 62 వామపక్ష ఎం.పిల మద్దతు ఉందని, వారికి మంత్రి పదవులు ఇస్తామని చెప్పినా, వాటిని త్యజించి తమకు పదవులు కాదని, ప్రజలకు హక్కులు, చట్టాలు కావాలని వామపక్షాలు కోరాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ చట్టం ఉండాలని వామపక్షాల వత్తిడి కారణంగా ఉపాధి హామీ చట్టం వచ్చిందని తెలిపారు. వంద రోజులుపని, రూ.100 కూలీతో ప్రారంభమైన ఈచట్టం నేడు దేశ ఆర్థిక వ్యవస్థలో పెనుమార్పులు సాధించిందని తెలిపారు. అటువంటి చట్టాన్ని మరింతగా విస్తరించి ప్రజలు కొనుగోలు శక్తి పెరగటానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పట్టణాలకు కూడా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన కేంద్రం పట్టీ పట్టినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.ఏడాదికి 200 రోజుల పనిదినాలు రూ. 600 కూలి ఇవ్వాలని అనేక మంది ఆర్థిక వేత్తలు కోరుతున్నారని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల 60 వేల కోట్లు కేటాయిస్తే మంద గమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ మెరుగు పడుతుందని మేధావులు చెప్తున్నారని .ఇలాంటి విషయాలు.పాలకవర్గాలకు చెవి కెక్కడం లేదని అన్నారు. మోడీ తిరిగి అధికారంలోకి వస్తే ఇలాంటి చట్టాలు కనుమరు గయ్యే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయ రంగంలో పని దినాలు క్రమంగా కుదిరించబడు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల కారణంగా పనులు లేక గ్రామీణ పేదలు పట్టణాలకు పెద్ద సంఖ్యలో వలసలు పోతున్నట్టు తెలిపారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పాటికే పట్టణాల్లో ఉపాధి హామీ పథకం ప్రారంభించారని అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని పట్టణాల్లో ఉపాధి పథకం ప్రారంభించి, బడ్జెట్ నిధులు పెంచాలన్నారు. ఇతర అన్ని రకాలు అల వెన్సులు, ప్రమాదబీమా సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాళ్ళూరి.నరసింహారావు, పూర్ణచంద్రరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యుత్ విజిలెన్స్ అధికారులు

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు నిర్వహించి సుమారు 8 లక్షల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. కవుతరం సెక్షన్ పరిధిలోని వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయం, ఆక్వా చెరువులపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ ఇ ఎం ఆల్ఫాన్ అధికారులు 48 బందాలుగా ఏర్పడి 3031 సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 273 సర్వీసులు అదనపులోడు వినియోగి స్తున్నట్లు గుర్తించి. వారికి రూ 8 లక్షల రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఇ మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే ఈ క్రింది నెంబర్లకు సమాచారం తెలపాలని కోరారు.9440812362, 9440812363, ఈ తనిఖీల్లో ఈ ఈ కె వెంకటేశ్వర్లు, గుడివాడ ఈఈ టి రామకృష్ణ, కవుతరం గా కె సుబ్బారెడ్డి మరియు గుడివాడ డివిజన్ పరిధిలోని ఏడీఈలు, ఏఈలు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడపగడపకూ మన ప్రభుత్వం' : మంత్రి

ప్రజాశక్తి-గూడూరు : సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పెడన నియోజకవర్గం లో మచిలీపట్నం పార్లమెంటరీ సభ్యుడు వల్లభనేని బాలశౌరితో కలిసి పెడన మండలం కమలాపురం సచివాలయ పరిధిలో ఉప్పల కలవ కుంటపాలెం, కమలాపురం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఉప్పలకలవగుంట గ్రామంలో 43.60 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, 23.94 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, చేవేంద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లోనాడు నేడు పథకంలో భాగంగా 65.30 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతుల ప్రారంభోత్సవం చేశారు. పెడన ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు, వైస్ ఎంపీపీ యాదరెడ్డి వరప్రసాద్, పెడన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గరికపాటి చారు మతి రామా నాయుడు, కమలాపురం గ్రామ సర్పంచ్ గుడిసేవ శ్రీనివాసరావు, చేవేంద్ర గ్రామ సర్పంచ్ ఉచ్చుల భాస్కరరావు పాల్గొన్నారు.

దాతల సాయంతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి-అస్వరపాలెం గ్రామాల మధ్య ఉన్న ఉన్న లింకు రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో రోడ్డు నిర్మాణానికి దాతలు సహకరించాలని పంచాయతీ సర్పంచ్ పంద్రాజు లంకమ ప్రసాద్ పిలుపునివ్వడంతో పలువురు దాతలు స్పందించి విరాళాలు అందించారు. హైదరాబాదులో ఉంటున్న యా కృ టి సుబ్బారావు రూ.25000, విశ్వనాధుని బసవ శంకర్రావు రూ.25000, మదివాడ రామ పద్మావతి దంపతులు రూ. 25000, రేపల్లె పార్థసారథి రూ. 25000, యా కృతి నరేష్ రూ పదివేల రూపాయలు విరాళాలు అందించడంతో రహదారి నిర్మాణాన్ని చేపట్టారు. వత్తి రీత్యా ఉద్యోగాల రీత్యా ఇతర పట్టణాల్లో స్థిరపడిన వారు గ్రామ అభివృద్ధికి సహకారం అందించడం ముదవాహం అని దాతలకు సర్పంచ్ లంకమ్మ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

'జగనన్నకు చెబుదాం'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలో ఈ నెల 13న చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం విజయవంతం చేయాలని తహసీల్దార్ కె.గోపాలకృష్ణ ఆదేశించారు. బుధవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ చేకు చిన రాట్నాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేలా సమిష్టి కృషి చేద్దామని ఆదేశించారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

21 నుంచి కబడ్డీ పోటీలు

కంకిపాడు : దసరా ఉత్సవాల సందర్భంగా కంకిపాడు మండలంలోని గొడవర్రు గ్రామంలో అక్టోబర్ 21 నుంచి 24వ తేదీల్లో బాబూ జగ్జీవన్‌రాం, అంబేద్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు కమ్యూనిటీ హాల్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంట్రీ ఫీజు రూ.500 అని, పోటీలు సాయంత్రం మూడు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు జరుగుతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 12 వేల రూపాయలు, రెండవ బహుమతిగా పది వేల రూపా యలు, మూడవ బహుమతిగా 8 వేల రూపాయలు, నాలుగవ బహుమతిగా ఐదు వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 7799220135, 9908507941, 9490297390 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చోరగుడి విజయ్, అద్దెపల్లి అశోక్, వరికూటి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన, టిడిపి ప్రెంట్ సంయుక్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అవనిగడ్డను నగర పంచాయతీగా అప్ గ్రేడ్ చేస్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ తెలిపారు. బుధవారం అవనిగడ్డలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ వరాహి సభకు లక్ష ఇరవై ఐదు వేల మంది వచ్చినట్లు ఇంటిలిజెంట్ రిపోర్టు వస్తే అంబటి రాంబాబు, అవనిగడ్డ ఎమ్మెల్యే మాత్రం జనం రాలేదని ప్రచారం చేస్తున్నారని,సమస్యలపై సమాధానం చెప్పకుండా జనం రాలేదని విమర్శలు చేయడం అంబటి సింహాద్రి దక్కిందన్నారు. నాలుగున్నర ఏళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. భూములు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు సావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య, జిల్లా పార్టీ నాయకురాలు సునీత, అవనిగడ్డ పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు పాల్గొన్నారు.

సురేష్‌బాబు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ బాబు సేవలు ప్రశంసనీయమని చల్లపల్లి తహసీల్దార్ కె. గోపాలకృష్ణ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామానికి చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ బాబు రూ.40 వేలు విలువ కలిగిన నూతన కంప్యూటరును తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత నిరుపేదల సేవలో తరిస్తున్న పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ సేవా సంస్థ డైరెక్టర్ వేములపల్లి సురేష్ బాబు ప్రభుత్వ కార్యాలయాలకు సైతం తనవంతు సహాయ సహకారాలు ప్రతినిత్యం అందిస్తూనే ఉన్నారని తెలిపారు. గతంలో చల్లపల్లి ఎమ్మార్వో కార్యాలయానికి ప్రింటర్ అందించారని తెలిపారు. దీంతో పాటు కార్యాలయ ప్రాంగణంలో లక్షలాది రూపాయల వ్యయంతో వీఆర్వో భవనాన్ని నిర్మించారని గుర్తు చేశారు. కరోనా సమయంలో రెండేళ్లపాటు ఫ్రంట్ లైన్ వారియర్లకు తన వంతు సహాయ సహకారాలు ప్రతినిత్యం అందిస్తూ మాస్కులు, శానిటైజర్లు ఎప్పటికప్పుడు సమకూరుస్తూ అండగా నిలిచారని గుర్తు చేశారు. రెవెన్యూ, పోలీస్ శాఖలకు, గ్రామ వాలంటీర్లకు సురేష్ అందించిన సేవలు ప్రశంసనీయమని తహసీల్దార్ గోపాలకృష్ణ అన్నారు.

కంప్యూటర్ బహూకరిస్తున్న దృశ్యం

చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని) మాట్లాడుతూ హైస్కూల్ స్థాయి నుంచి ఇంజనీరింగ్, మెడిసిన్ వరకు పేద విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా వారు ఆసక్తి కలిగిన రంగాల్లో విద్యను ఉచితంగా అందిస్తూ ఐవిఎం డైరెక్టర్ సురేష్ బాబు పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ వందలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. గతంలో మహిళా ఆర్థిక అభివృద్ధికి, ఆర్థిక స్వావలంబనకు యువతులకు, మహిళలకు, వితంతువులకు ఉచిత కుట్టు శిక్షణ అందించి, ఉచితంగా కుట్టు మిషన్లు కూడా బహుకరించి వారు జీవితాల్లో వారు స్థిరపడేందుకు తన వంతు ప్రోత్సాహాన్ని అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

అఖిలేష్‌కు జాతీయస్థాయిలో పతకం

ప్రజాశక్తి- ఉయ్యూరు : ఉయ్యూరులోని విశ్వశాంతి విద్యాసంస్థల ఎన్‌సిసి కేడెట్‌కు అరుదైన గౌరవం లభించింది. ఎన్‌సిసి 16 (ఎ)బెటాలియన్ మచిలీపట్నం ద్వారా ఢిల్లీలో సెప్టెంబర్ 17 నుంచి 30వ తేదీ వరకూ జరిగిన ఎన్‌సిసి నేషనల్ క్యాంపు (ఆలిండియా తల్ సైనిక్ క్యాంప్)లో జెయుఓ అఖిలేష్ పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించారు. మ్యాప్ రీడింగ్ కాంపిటేషన్‌లో ఆంధ్రప్రదేశ్-తెలంగాణా డైరెక్టరేట్ నుంచి అతడు విశేష ప్రతిభ కనబర్చాడు. దేశవ్యాప్తంగా 17 డైరెక్టరేట్ల పరిధిలోని కేడెట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మెడల్ సాధించిన అఖిలేష్‌ను విశ్వశాంతి విద్యాసంస్థల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యనిర్వాహక డైరెక్టర్ ఎం.సూర్యశేఖర్, సిఇఒ గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ కె.పద్మజావాణి, 16 (ఎ) ఆంధ్రా ఎన్‌సిసి బెటాలియన్ కెప్టెన్ (ఎఎన్ఒ సిపిటి) వేమూరి ఎలిజబెత్‌రాణిలు అఖిలేష్‌ను అభినందించారు. విశ్వశాంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎన్‌సిసి కేడెట్ల శిక్షణలు బాలుర, బాలికల విభాగంలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నాయి. ఇక్కడి పాఠశాల, కళాశాల స్థాయిలో ఎన్‌సిసి ఆఫీసర్లు శిక్షణలు ఇస్తున్నారు. ఎంపికైన కేడెట్లకు చిన్న ఆయుధాలు, పరేడ్‌లో ప్రాథమిక సైనిక శిక్షణ

అఖిలేష్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం

ఇస్తున్నారు. కార్ప్‌లో సాధించిన విజయాల ఆధారంగా ఆర్మీ, నేవీ,ఎయిర్ ఫోర్స్ ఎంపికల సమయంలో సాధారణ అభ్యర్థుల కంటే ఎన్‌సిసి సర్టిఫికెట్ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తారు. ఎన్‌సిసి శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ధైర్యసాహసాలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, లౌకిక దృక్పథం, సాహసం, క్రీడాస్ఫూర్తి, నిస్వార్థ సేవా భావాలు పెంపొందించబడుతున్నాయి. శిక్షణ సమయంలో విద్యార్థులకు డ్రిల్, షూటింగ్, ఫిజికల్ ఫిట్నెస్, మ్యాప్ రీడింగ్, ఫస్ట్ ఎయిడ్, గ్లైడింగ్, ఫ్లయింగ్, బోట్ పుల్లింగ్, సెయిలింగ్‌తో పాటు క్యాంప్ ట్రైనింగ్‌లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ అవసరాలకు తగ్గట్టు ప్రాథమిక సైనిక శిక్షణ ఇస్తున్నామని వేమూరి ఎలిజబెత్‌రాణి తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు

భారాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)

ఛార్జీలు, గ్యాస్, పెట్రోలను తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి-జనసేన పార్టీలు పరస్పరం వ్యతిరేకించుకుంటాయని, కానీ ఈమూడు పార్టీలు బిజెపికి దాసోహమంటున్నాయని అన్నారు. గత నాలుగున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదని విమర్శించారు. కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రైతుల నడ్డివిరిచేందుకు చట్టాలు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. వీటికితోడుగా ట్రూ అప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలు తదితరాల పేరుతో ఇప్పటి వరకు ప్రజల నుండి రూ.25 వేల కోట్లు వసూలు చేశారని విమర్శించారు. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు విద్యుత్‌పై ఇస్తున్న సబ్సిడీలను కుంటిసాకులు చెప్పి ఎగవేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలకు తోడు విద్యుత్ ఛార్జీలు ప్రజలకు పెనుభారంగా మారాయన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించి అన్ని నిత్యావసర సరుకులను చౌకడిపోల ద్వారా ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. ప్రజా పోరాటాల ద్వారానే వీటిని సాధించుకోగలమన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలు పల్లంలో ఉన్నాయని , రోడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి మౌలికమైన వసతులు లేవని అన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, కాలనీలు మెరక చేసి మౌలిక వసతులు కల్పించాయాలని డిమాండ్ అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, కళ్లం వెంకటేశ్వరరావు, టి.లక్ష్మణస్వామి, బాపులపాడు మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, మండల నాయకులు ఆంజనేయులు, నల్లి ఆంజనేయులు, కోరం రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అబ్దుల్ భారీ, కెవిపిఎస్ జిల్లా నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ

ఈ బైక్ ర్యాలీ బాపులపాడు మండలం బొమ్ములూరు, కొయ్యూరు, వేలేరు, రేమల్లె, మడిచర్ల, కొత్త మల్లవల్లి, మల్లవల్లి, రంగన్నగూడెం, శింగన్నగూడెం, కోడూరుపాడు గ్రామాల మీదుగా సాగింది. గురువారం కూడా బాపులపాడు మండలంలో బైక్ ర్యాలీ కొనసాగుతుంది.

పంచాయతీల్లో అదనపు ఆదాయం సమకూర్చే ప్రాజెక్టులు : డిల్లీరావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే ప్రత్యేక ప్రాజెక్టును జిల్లాలో అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, జూపూడి గ్రామ పంచాయతీలో సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎస్ఎల్ఆర్‌యం)పైలట్ ప్రాజెక్టును బుధవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆదనపు ఆదాయాన్ని సమకూర్చే సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ పైలట్ ప్రాజెక్టును జూపూడి గ్రామంలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జూపూడి గ్రామంలో పైలట్ ప్రాజక్టుగా నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రంలో పండిస్తున్న దొండ, బెండ, వంగ, కాకర,మొక్క జొన్న, హైబ్రిడ్ గడ్డి వంటి పంట

సాగును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలోని నివాస గహాలను సందర్శించి ఇంటిలోని వ్యర్థ నీళ్ల నిర్వహణ పై కలెక్టర్ డిల్లీరావు అవగాహన కల్పించారు. అనంతరం ఏపి మోడల్ ప్రైమరి స్కూల్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, డిపివో జయచంద్ర గాంధీ యంపిడివో బి. రామకష్ణ నాయక్, తహాశీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

కొండ ప్రాంతవాసులకు గృహాలు : కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : కొంత ప్రాంత వాసులకు న్యూ రాజరాజేశ్వరి పేటలో గహాలను కేటాయించాలని విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధువారం ఆయన సర్కిల్-1 పరిధిలో 54వ డివిజన్ మీలాబ్ హోటల్ సమీపంలోని కొండ ప్రాంతంలో పర్యటించారు. కొండ ప్రాంత వాసులు నివాసం ఉంటున్న ఇళ్ళను పరిశీలించారు. కొండచరియలు పడేటట్లు ఉండటం గమనించిన కమిషనర్ అక్కడ నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించి వారికి రాజరాజేశ్వరీ పేటలో గహాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ అర్షద్ అకీబ్, జోనల్ కమిషనర్ డా.రవిచంద్, ఇఇ నారాయణ మూర్తి పాల్గొన్నారు.

సిఎస్‌కు దసరా ఉత్సవాల ఆహ్వానం

ప్రజాశక్తి- వన్‌టౌన్ : దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డికి బుధవారం దుర్గగుడి అధికారులు ఆహ్వాన పత్రిక అందించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, నూతన ఇఒ కె.ఎస్.రామారావు ఆయనను కలిసి ఆహ్వానించారు.

ఆడ పిల్లలను ప్రోత్సహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : బాలికలే భవిష్యత్‌గా గుర్తించి ఆడపిల్లలను ప్రోత్సహించి అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. అంతార్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మేరీ స్టెల్లా కళాశాల, చైల్డ్ లైన్ 1098, పోలీస్, ఐసిడిఎస్, బాలలహక్కుల పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ముంద్రించిన బాలికలే భవిష్యత్తు అవగాహన పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, డ్వామా పీడీ జె.సునీత, ఫోరంఫర్ చైల్డ్ రెట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అవర రమేష్, మేరీ స్టెల్లా కళాశాల సోషల్ వర్క్ హెచ్ఓడి సిస్టర్ సహాయ మేరి, బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కె. ప్రకాశ్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లావ్యాప్తంగా సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఇంబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. వినియోగించుకోడానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాస రావు, ఎంపిపి పి.జ్యోత్స్న, సర్పంచ్ ఎన్ నళిని ఆశా లత పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రావిరాల ఉదయ్ కుమార్,** తండ్రి : మరియన్న అలియాస్ మనోహర్,వయస్సు : 32 సం॥, నివాసం : డోర్ నెం. 4-147/ఎ, కంభంపాడు గ్రామం, వత్సవాయి మండలం, యన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంట జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి

ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, వత్సవాయి మండలం, కంభంపాడు గ్రామపంచాయితీ ఏరియాలోని కంభంపాడు గ్రామము తాలూకా, ఆర్.యస్.నెం. 350లో నాకు హక్కు గల య. 0.05 శెంట్లు (లేక) 242 చ॥గ॥ లకు హద్దులు : **డాక్యుమెంట్ నెం.5505/2023 తూర్పు** : సాలె నరసింహారావు గారి ఆస్థి, **దక్షిణం** : సాలె దాసు గారి ఆస్థి, **పడమర** : పంచాయితీ సిసి రోడ్డు, **ఉత్తరం** : యితరుల ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం,సెల్ : 9848022542

In the Court of the IV Addl. District Judge, Kakinada
M.V.O.P. 200 / 2018

Between:
Kundula Cinna Appa Rao (died)
Kundula Kanaka Durga & Others ***...Petitioners***
AND
Burugupalli Srinivasa & Others ***...Respondents***

To:
R-1: Burugupalli Srinivasa Rao, S/o. Satyanarayana, aged 45 years, Bus Driver, Tripuvaram Village, Neelayigudem Mandal, Nalgonda Dist.
R-2: M/s. Thirumal Cabs, Orange Tours and Travels, Rep. Muthyala Sunil Kumar, S/o. not known, aged 48 years, Bus Owner, D.No. 54-6-42, 4th line, P 131, Auto Nagar, Vijayawada, Krishna Dist.,

NOTICE

Take notice that the above named petitioner filed the above MVOP against you and another for grant compensation and the same is posted on 20-10-2023 for your appearance you on here by directed to appear before the Hon ble Court **on 20-10-2023 at 10.30 am** in person or through advocate without fail you fail the matter will be decided ex-parte against you.
(By order of the Court)
S.BHAGAVAN, Advocate
Kakinada, Cell: 98481 86657

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం.60/2017 ఇన్ ఓ.యస్. నెం.385/2005

బిట్వీన్ :
గడ్డి వెంకటప్పారెడ్డి (డైడ్) మరి ఇతరులు ..డిహెచ్ఆర్స్
మరియు
తోటపూల మాధవరావు S/o వెంకటేశ్వరరావు, హిందువు, వ్యవసాయం, 45 సం॥లు, కోడూరు, ఏ-కొండూరు మండలం, యన్‌టిఆర్ జిల్లా.... జెడిఆర్

పై నెంబరు దావాలో డిహెచ్ఆర్స్ దావా డిక్రీ బాకీ రాబట్టుకునే నిమిత్తం జెడిఆర్‌కు చెందిన దిగువ తెలియపరచిన షెడ్యూల్ దాఖలా ఆస్థిని శ్రీ కోర్టువారు ది. 30-10-2023వ తేదీన వేలం వేయుటకు నిర్ణయించి యున్నారు. కావున వేలంలో పాల్గొనదలచిన వారు ది. 30-10-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యందు వేలం జరుగును. కావున పైన తెలిపిన జెడిఆర్‌కు, వేలంలో పాల్గొనదలచిన పాటదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

యన్‌టిఆర్ జిల్లా, ఏ-కొండూరు మండలం, తిరువూరు సబ్ రిజిస్ట్రీ వారి యిలాకా, కోడూరు గ్రామంలోని ఆర్.యస్.నెం. 217 దాఖలా య.0-50 సెంట్ల మెరక భూమికి హద్దులు
తూర్పు : తోటపూల లోకేశ్వరరావు భూమి
దక్షిణం : యలమర్తి ఉషారాణి మామిడితోట
పడమర : యలమర్తి పుల్లారావు మామిడితోట
ఉత్తరం : జెడిఆర్‌కు చెందిన ఆర్.యస్.నెం.217 దాఖలా మిగతా భూమి

శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి
అత్తునూరు ప్రభాకరరెడ్డి,
తిరువూరు. **డిహెచ్ఆర్స్ అడ్వకేట్, తిరువూరు.**
ది.10-10-2023 **సెల్ : 94409 89132.**

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జిగారి దివ్యసముఖమునకు.
ఐ.ఎ.నెం.687/2023 ఇన్ ఓ.ఎస్.నెం.30/2021

బిట్వీన్:
రెండుచింతల సూర్యకిరణ్ ...పిటిషనర్
మరియు
కామినేని సాంబశివరావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

17వ రెస్పాండెంట్:- గూడూరు నాగ ప్రసాద్, తండ్రి కనకదుర్గా ప్రసాద్, డోర్ నెం.52-1/9-4, ఎఫ్-2, 5వ ఫ్లోర్, సూర్యాటవర్స్, ఎన్.టి.ఆర్.కాలని, గుణదల, విజయవాడ-8.
18వ రెస్పాండెంట్:- సుంకర పూజిత, భర్త గూడూరు నాగ ప్రసాద్, డోర్ నెం.52-1/9-4, ఎఫ్-2, 5వ ఫ్లోర్, సూర్యాటవర్స్, ఎన్.టి.ఆర్.కాలని, గుణదల, విజయవాడ-8.
25వ రెస్పాండెంట్:- కాటమనేని రామ్, తండ్రి దుర్గాప్రసాదరావు, డోర్ నెం.28-16-5, చింతావారి వీధి, రామ మందిరం దగ్గర, అరండల్‌పేట, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ నందు పైన తెలిపిన 17,18 మరియు 25 రెస్పాండెంట్లుకు హాజరు నిమిత్తము ది.20-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన 17,18 మరియు 25 రెస్పాండెంట్లుకు వాయిదా రోజు ఉ.10-30 గం.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల వారికి పరోక్షముగా పై పిటిషన్‌ను తీర్మానము చేయబడునని, ఇందు మూలముగా తెలియజేయటమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది:20-10-2023

ఇట్లు
ఎ.నిర్మల్‌బాబు,
అడ్వకేట్, విజయవాడ.
సెల్.నెం.8099575045

మోటార్ల ద్వారా నీరు పెట్టుకుంటున్న దశ్యం

శనగపాడు ఛానల్‌పై శీతకన్ను

(మొదటి పేజీ తరువాయి)

ఎండుతున్నాయి. ఈ నేపథ్యంలో శనగపాడు సప్లై ఛానల్ పరిధిలో 80 మోటార్ల ద్వారా కొంతమంది వ్యక్తులు ఎగువ పొలాలకు నీరు పెట్టుకోవడం సాగునీటి దుస్థితిని వెల్లడిస్తోంది. మోటార్ల కారణంగా చివరి భూములకు మీరందటం లేదని పలువురు బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎకరానికి రూ.25 వేల నుండి లక్ష వరకు నష్టం

ఎకరానికి రూ.25 వేల నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, కానీ సాగు నీరందకపోవడంతో పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని బాధిత రైతులు వాపోతున్నారు. మిర్చి పొలాలకు ప్రతి రోజూ నీటి తడులు అవసరమని పేర్కొంటున్నారు. నీరులేక మిర్చి పంట పూర్తిగా బెట్టకు వచ్చి మొక్కలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

సప్లై ఛానల్‌కు మరమ్మతులు

గండ్లుపడిన శెనగపాడు సప్లై ఛానల్‌కు అధికారులు తీరిగ్గా మరమ్మతులు చేస్తున్నారు. గండ్లుపడిన రెండు నెలలకుగాని చర్యలకు ఉపక్రమించలేదు. పొక్లయినర్ సాయంతో ఇసుక మేటను తొలగించారు. మునేటి నుండి సాగునీరు చివరి భూములకు వెళ్లేవిధంగా ప్రత్యేక పాయలు ఏర్పాటు చేశారు. నందిగామ ఎఎంసి చైర్మన్ మస్తాన్, నందిగామ సొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్ కాంట్రాక్టు బాధ్యతలు తీసుకొని సప్లై ఛానల్ వద్ద తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు.

నాట్లు వేసిన తర్వాత సాగు నీరు రావటం లేదు
కర్రి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు, అనాసాగరం

వేలాది రూపా యలు పెట్టు బడులు పెట్టిన తర్వాత పంటలకు నీరందటం లేదు. రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. శనగపాడు సప్లయ్ ఛానల్‌కు 130 ఏళ్ల చరిత్ర ఉంది. శనగపాడు నుండి కంచల వరకు కాల్వ ఉంది. మునేరు వరద ఉధతికి కాల్వ కట్టలు తెగిపోవటంతో నీరు దిగువకు రావటం లేదు. తక్షణమే చివరి భూములకు సాగు నీరందించి రైతులను ఆదుకోవాలి.

సప్లయ్ ఛానల్‌ను ఆధునీకరించాలి
చనుమోలు సైదులు, కౌలు రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి

పాలకులు, అధికారులకు ముందు చూపు లేదు. దశాబ్దాల చరిత్ర ఉన్న శనగపాడు సప్లయ్ ఛానల్ ఆధునీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతులు రాజకీయాలకు అతీతంగా సాగునీటి కోసం పోరాడాలి.

తిరువూరు నగర పంచాయతీ
టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 239/2023/ఇ1, **తేది : 09-10-2023**

తిరువూరు నగర పంచాయతీ నందు గడప గడపకు మన ప్రభుత్వము (జి.జి.ఎం.పి.) గ్రాంటు నుండి సి.సి. రోడ్లు నిర్మాణము పనులు మరియు సాధారణ నిధుల నుండి బోర్‌వెల్ నిర్మాణము పనులు చేయుటకు టెండర్లు పిలువడమైనది.
1) బిడ్ స్వీకరణకు ప్రారంభతేది : 10-10-2023, సాయంత్రం గం. 4-00
2) బిడ్ స్వీకరణకు ఆఖరు తేది : 24-10-2023 సాయంత్రం గం. 4-00
కావున పై పనుల పూర్తి వివరములకు మరియు డౌన్‌లోడ్‌కు **www.tender.apeprocurement.gov.in** చూడవచ్చును అని తెలియజేయడమైనది.

సం/- కమీషనరు,
తిరువూరు నగర పంచాయతీ.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

గుడివాడలో...

కోడూరులో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రపంచ వ్యాప్తంగా బాలికల హక్కులను తెలియజేసేందుకే అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి .గీతాబాయి పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక లేదియంప్తిల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ జి .గీతాబాయి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య ,పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహాల వివక్షతలపై అవగాహన పెంచటమే అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ. ఆనంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎల్. హరి బాబు, బి .రాజేంద్ర కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్ లు పాల్గొన్నారు. **గుడివాడ** : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏఎన్నార్ కళాశాల ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్, ఎన్‌సిసి విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కూడలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద ప్రిన్సిపల్ రాణి, రెడ్ క్రాస్ చైర్మన్ స్పందన, విద్యార్థినిల ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డియస్‌పి శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ కుటుంబంలోనీ ఆడపిల్లలపై వివక్షత చూపకుండా వారిని అని రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. మహిళలు ముఖ్యంగా బాలికల సంరక్షణకు చట్టంలో అనేక హక్కులు ఉన్నాయనీ, వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మడకా ప్రసాద్, సభ్యులు పునీందర్, గంటా చంద్రశేఖర్, వివిధ మున్సిపల్ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : విద్యార్థినుల జీవితంలో కష్టాలను ఎదిరించిగల శక్తి కేవలం చదువు ద్వారానే సాధ్యమవుతుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు చంద్రగిరి రాధా కుమారి అన్నారు. స్థానిక ఏ ఏ ఎన్ ఎం అండ్ వివిఆర్ ఎస్ ఆర్ పాలిటెక్నిక్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకుమారి మాట్లాడుతూ కష్టపడి పని చేస్తే తప్పక ఫలితాలు ఉంటాయని అన్నారు. సైబర్ నేరాల గురించి, ఆడపిల్లలకు అందుబాటులో ఉన్న చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎన్ రాజశేఖర్, అధ్యాపకులు, మొదటి సంవత్సరం విద్యార్థి నులు పాల్గొన్నారు. **ప్రజాశకి-మచిలీపట్నంరూరల్** : మచిలీపట్నం మండలం బైరాగిపాలెంలోని సత్యభారతి గర్ల్స్ హెూమ్‌లో బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా ఐసిడిఎస్ పిడి డి. సువర్ణ కుమరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కృష్ణ జిల్లా చైర్మన్ సువార్త, బెరాకా మినిస్ట్రీస్ లక్ష్మి, దిశ పోలీస్ స్టేషన్ సి ఐ రవికుమార్, మచిలీపట్నం, మొవ్వ సిడిపిఒ లు గ్లోరీ,భానుమతి,రోటరీ క్లబ్ సెక్రటరీ అనుపమ, రోటరీ లాయర్ అజమాతున్నీస బేగం, రోటరీ మోసెస్, బెరాక మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ కిరాణపాల్ పాల్గొని బాలికల హక్కులు,చట్టాలగురించారు. తమను తాము రక్షించుకునే విధముగా ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను కలిగి ఉండాలని తెలిపారు. అనంతం బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హైనీ హాస్టల్ బాలికలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరు లోని జివి అకాడమీ స్కూల్ నందు బుధవారం అంతర్జాతీయ బాలిక రక్షణ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించి బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జివి అకాడమీ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న విద్యా, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం, ఇలా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీవి అకాడమీ స్కూల్ ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మంత్రి బొత్స నుంచి కళాశాల సెక్రటరీ లక్ష్మణస్వామి తదితరులు

పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలకు అవార్డు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : విజయవాడ వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాలకు 'ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్' -2023 అవార్డు లభించింది. ఏపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు హోటల్ పార్చ్యున్ మురళీ పార్కులో సరస్వద ది అప్రిసియేషన్ 2023 ఆధ్వర్యంలో 10వ తేదీ మంగళవారం రాత్రి కార్యక్రమం జరిగింది. ఉన్నత ప్రమాణ విలువలు కలిగిన ఎన్ఏఏసిఏ ++ వచ్చిన పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలకు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్-2023 అవార్డును మరియు ప్రశంసా పత్రాన్ని కళాశాల సెక్రటరీ పడుచూరి లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఎ. పతంజలి శాస్త్రికి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ జే. శ్యామలరావు, ఏపిఎస్‌సిహెచ్ఇ చైర్మన్ కె. హేమచంద్ర రెడ్డి, ఐఐటి శ్రీసిటీ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం, చిత్తూరు ప్రొఫెసర్ కె. రామమోహనరావు, కళాశాల నుండి ఎస్‌కెపివివి జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎస్. మణికంఠ, అకడమిక్స్ డీన్ విజయ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కళాశాకు ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ -2023 అవార్డు వచ్చిన సందర్భంగా కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

15 నుండి దుర్గగుడి వైపు రాకపోకలు నిలిపివేత

ప్రజాశక్తి- వన్‌టౌన్ : దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు దసరా ఉత్సవాల సందర్భంగా కెనాల్ రోడ్‌లోని వినాయక ఆలయం నుండి ఘాట్ రోడ్డు ద్వారా తాత్కాలిక క్యూ లైన్లు ఏర్పాటు చేయటమైనది. కావున ట్రాఫిక్ పోలీస్ వారి సూచనల మేరకు ఉత్సవాల నేపథ్యంలో వాహనాలు దారి మళ్లించబడునని దుర్గగుడి అధికారులు బుధవారం నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. భవానీపురం నుండి వన్‌టౌన్ వైపు వచ్చు అన్ని వాహనాలు దుర్గా ఫ్లైఓవర్ మీదుగా ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. తాడేపల్లి, వన్‌టౌన్ నుండి కుమ్మరిపాలెం వైపు వెళ్ళు వాహనాలు కనకదుర్గ ఫ్లైఓవర్, సితార, సొరంగం, చిట్టినగర్ మీదుగ మళ్లించబడునని తెలిపారు. కుమ్మరిపాలెం నుండి గానీ, వన్‌టౌన్ నుండి గానీ వచ్చే ఎటువంటి వాహనాలు దుర్గగుడి రెండు వైపుల నుంచి ఎటువంటి వాహనాలు అనుమతించబడవన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కెవికె ఘంటసాల, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)వారి సంయుక్త ఆధ్వర్యంలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని గహ విజ్ఞాన విభాగం శాస్త్రవేత్త జి కష్ణవేణి ఘంటసాల మండల పరిధిలోని దాలిపర్రు గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా హాజరైన కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి శ్రీలత మాట్లాడుతూ కెవికె ద్వారా మహిళల అభివద్ధికి ఉపయోగపడే వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. పండ్లు కూరగాయలు ఉపయోగాలు మరియు పండ్ల యొక్క విలువ ఆధారిత ఉత్పత్తులైన జాము, స్క్వాష్, జల్లీల తయారీ వంటి వాటిని నిర్వహించుకోనే విధానాన్ని మరియు కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తులైన పచ్చళ్ళు, కారంపొడులు మొదలైన ఉత్పత్తుల తయారీ విధానాన్ని వివరించి వాటి ద్వారా స్వయం ఉపాధి పొందాలని అభిలాషించారు. ఆరంజ్ స్క్వాష్ తయారీ విధానాన్ని వివరించి తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో దారిపర్రు గ్రామ సర్పంచ్ శ్రీమతి డోతిపర్తి శాంతకుమారి, కేవీకే శాస్త్రవేత్తలు మంజువాణి, యశ్వంత్ కుమార్, రేవతి రెడ్డి, వెంకటలక్ష్మి, నవీన్ మరియు మహిళలు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది : కలెక్టర్

ప్రజాశక్తిలి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో మచిలీపట్నంలో స్థానిక పోర్ట్ రోడ్లో నిర్మించిన 'బాలసదన్' నూతన భవనాన్ని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య నాని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ , మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మలతో కలిసి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాతల వివరాలతో ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. నూతన భవనంలో డార్మెటరీ రూములు, డైనింగ్ రూమ్, ఆఫీస్ రూమ్ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా వారు అనాధ బాలికలకు దాతల సహకారంతో నూతన వస్త్రాలు దుప్పట్లు పంపిణీ చేశారు. అనాధ పిల్లలను అక్కున చేర్చుకుని వారిని సంరక్షించేందుకు బాలసదనం ఏర్పాటు చేసినట్లు, అనాధలను ఈ విధంగా ఆదుకోవడంలో దాతల సహకారం మరువలేనిదని కలెక్టర్, ఎమ్మెల్యే తెలిపారు. బాలసదనంలో బాలికలకు అవసరమైన మౌలిక వసతులు డార్మిటరీలు, డైనింగ్ రూమ్, టాయిలెట్స్ సౌకర్యం కల్పించినట్లు, డార్మెటరీ రూములలో బాలికలకు దాతల సహకారంతో మంచాలు, బెడ్స్, దుప్పట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలను ఎమ్మెల్యే కలెక్టర్ అభినందించి వారి దాతత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా దాతలను కలెక్టర్ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, స్థానిక కార్పొరేటర్ చిత్తజల్లు ప్రసన్న, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, సివిల్ సప్లై కార్పొరేషన్ డిఎం శ్రీధర్, నగర పాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సిలార్ దాదా తదితరులు పాల్గొన్నారు.

బాలసదన్ భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, జెసి, పేర్ని నాని

రెండోరోజూ విఓఎల నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వివోఏ లా ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వివోఎల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన వివోఏలు ధర్నా రెండో రోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి మాట్లాడుతూ వివోఏ లా ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమాఖ్య లో మెర్జ్ చేయటం వలన వేలాదిమంది వివోఏలకు ఉపాధి పోతుందన్నారు ఇది మానవ వనరులకు విగాథమని వివోఏ ల ఉపాధికి నష్టం లేకుండా వివోఎల మెర్జ్ ఎక్కువ సంఘాలు ఉన్న వివోల నుండి తక్కువ సంఘాలు ఉన్న వివో లకు సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి రాజకీయ జోక్యము ఉండకూడదన్నారు . వివోఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శ లు విజయలక్ష్మి, రజిని లు మాట్లాడుతూ ఉపాధి కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం చెల్లించాలని ,వయసు పైబడిన వారికి అనారోగ్యంతో ఉన్నవారికి వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి వివోఏ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈమధ్యకాలంలో అనేకమంది వివోఏలు మరణించడం, ఆత్మహత్య చేసుకోవటం జరిగిందని దీనికి కారణం ప్రభుత్వ అధికారులు ఒత్తిడిలు,రాజకీయ వేధింపులే కారణమన్నారు. కాబట్టి రాజకీయ నాయకుల జోక్యాన్ని నేను వారించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు పంచల నరసింహారావు మాట్లాడుతూ వివోఏల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కొరకు చేసే ఉద్యమాలకు సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శి నాగ ధనలక్ష్మి, అన్నపూర్ణ ,సుజాత, విజయనిర్మల, విజయ్ కుమారి, ఆదిలక్ష్మి ,విజయలక్ష్మి , భూలక్ష్మి, ఎండి యూనస్, పలువురు వివోఏలు, పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న విఒఎలు

బైక్ దొంగలు అరెస్టు

- తొమ్మిది వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : అంతర్ జిల్లా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను వీరవల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. నిందితుల దగ్గర నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంభందించి వీరవల్లి పోలీస్ స్టేషన్లో గన్నవరం డిఎస్పి జయ సూర్య విలేకర్లకు తెలిపిన వివరాలు ప్రకారం వీరవల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వీరవల్లి సమీపంలో ఏలూరు వైపు నుండి విజయవాడ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించడంతో వారి పేర్లను తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు గ్రామానికి చెందిన పులవర్తి లీలా సాయి గుప్తా, కాళ్ల మండలం ఉండి గ్రామానికి చెందిన చెప్పల యోగేశ్వరరావు, పాలకోడూరు మండలం క్రిస్టియన్ పేటకు చెందిన దాసి విజయ్ విజయలపై పలుచోట్ల కేసులు ఉండటాన్ని గుర్తించిన పోలీసులు వారిని తమదైన కోణంలో ప్రశ్నించారు. పోలీసుల విచారణలో కష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన ద్విచక్ర వాహనాల చోరీలో తమ ప్రమేయం ఉన్నట్లు అంగీకరించారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 4, ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఒకటి, గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, మండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వాహనంతో కలిపి మొత్తం తొమ్మిది వాహనాలను పోలీసులు రికవరీ చేశారు. విలేకరుల సమావేశంలో హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లునవీన్ నరసింహమూర్తి. వీరవల్లి ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందజేస్తున్న సెర్ప్ సిఇఒ ఇంతియాజ్

చూడ చక్కగా...

- అలరించిన శాస్త్రీయ నృత్యాలు
- ప్రత్యేక ప్రదర్శనగా 'నవదుర్గ'
- ఘనంగా ముగిసిన దసరా సాంస్కృతికోత్సవాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: దసరా మహోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న దసరా సాంస్కృతికోత్సవాలు ఘనంగా ముగిశాయి. రెండో రోజు బుధవారం నగరంలోని ఎంబివికె భవన్‌లో జరిగిన శాస్త్రీయ నృత్యాలు ఆహుతులను అలరించాయి. నగరంలోని వివిధ నృత్య అకాడమిలు, సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. అంతకుముందు 'ఆధునిక నవదుర్గ' పేరుతో నలంద డిగ్రీ కళాశాల, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు చేసిన ప్రత్యేక కార్యక్రమం ఉత్సవాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుత సమాజంలో స్త్రీలు, అలాగే గతంలో మహిళలు ఏవిధంగా రాణించారో వారి ఇతి వృత్తాలను తీసుకుని చక్కగా కళాశాల విద్యార్థులు వివరించారు. నవ దుర్గ కార్యక్రమంలో భాగంగా తొమ్మిది మంది విద్యార్థినులు తొమ్మిది పాత్రలతో చక్కగా వివరించారు. అనంతరం నలంద విద్యానికేతన్ విద్యార్థులు ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్‌తో ప్రత్యేక పాటలతో తమ సృజనాత్మకతను వ్యక్తపరచారు.

శాస్త్రీయ నృత్యాలు...

రెండో రోజు ఎనిమిది సంస్థల నుండి శాస్త్రీయ నృత్యాలను నిర్వహించారు. నటరాజ రామకృష్ణ ఆర్ట్స్ అకాడమి నుండి నృత్య విశారద పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు, శ్రీ వాగ్ధేవి కూచిపూడి నృత్యాలయ నుండి నాట్యాచార్య సప్పా శివకుమార్, నృత్య కళానియలం నుండి నాట్య చారిని గోనుగుంట శైలశ్రీ, నాట్యాంజలి కూచిపూడి నృత్యాలయ నుండి నాటాచార్య మాగులూరి తినాధాచారి, ఆధ్వర్యంలో నృత్యరూపకం అలరించింది. శ్రీ కనకదుర్గా నృత్య మందిర్ నుండి నాట్యా చారిణి యల్లాజ్యోసుల అనూరాధ, నరేంద్ర కళాక్షేత్ర డాన్స్ అకాడమి నుండి నాటాచార్య యడం నరేంద్రకుమార్, నాట్య తరంగిణి కూచిపూడి డాన్స్ ఇనిస్టిట్యూట్ నుండి మలిశెట్టి అనూషా నాయుడు, పంచమవేద కూచిపూడి నృత్యాలయం నుండి నాటాచార్య నట్టు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యాలను వేసి అలరించారు.

సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి

మన సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో గొప్ప పేరు ఉందని, వాటి గురించి నేటి తరం విద్యార్థులు, ముఖ్యంగా యువత తెలుసుకోవాలని సెర్ఫ్ సీఈవో ఎ.ఎం.డి.ఇంతియాజ్ అన్నారు. ఎంబివికె ఆధ్వర్యంలో నగరంలోని ఎంబి భవన్‌లో జరుగుతున్న దసరా సాంస్కృతికోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా చక్కటి కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు గోళ్ల నారాయణ, ఎంబివికె కార్యక్రమాల కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, సాంస్కృతికోత్సవాల నిర్వహణా కమిటీ కన్వీనర్ స్వరూపారాణి, కె.ఉషారాణి, పి.విజయ పాల్గొన్నారు.

నేటి నుండి 'సేఫ్' సాంస్కృతికోత్సవాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యువతరంలో ముఖ్యంగా విద్యార్థులలో లింగ సమానతపై చైతన్యం కల్పించాలనే ప్రధాన ఉద్దేశంతో సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ) ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీలలో అంతర కళాశాలల సాంస్కృతికోత్సవాలను నిర్వహించనున్నట్లు సేఫ్ అధ్యక్షులు జి.జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. మొగల్‌రాజపరంలోని సిద్దార్ధ ఆడిటోరియంలో జరిగే ఈపోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. సమాజంలో స్త్రీలకు సముచిత స్థానం కల్పించాలని వారి రక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. స్త్రీ, పురుషులలో ముఖ్యంగా యువతరంలో ఈఅంశాలపై అవగాహన పెంచుకునేందుకు విస్తృత స్థాయి చర్చ జరగాలని ఇందులో భాగంగానే వివిధ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈపోటీలు తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పోటీలు లింగ సమానతపై ఆలోచన కలిగింప విధంగా వివిధ అంశాలను పోటీలను సబ్జెక్టులుగా నిర్ణయించడం జరిగిందన్నారు. లఘునాటికలు, వీధి నాటికలు, ముఖాభినయం, ప్లాష్‌మాబ్, వీధి నాటిక, మిస్ అండ్ మిస్టర్ సేఫ్, ఆత్మ రక్షణా ప్రదర్శన, వాద ప్రతివాదన పోటీలు ఉంటాయన్నారు. అన్ని పోటీలు లింగ సమానత్వం, అసమానత, హింస తదితర అంశాలు థీమ్‌గా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపోటీలలో పాల్గొనడానికి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, ఫార్మశీ తదితర అన్ని కళాశాలల విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈపోటీలలో పాల్గొనేందుకు ఇప్పటికే ఆన్‌లైన్‌లో పేర్లను విద్యార్థులు నమోదు చేసుకున్నారని తెలిపారు.

కొండ ప్రాంత వాసులకు గృహాలు : కమిషనర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: 54వ డివిజన్ కొండ ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం పర్యటించారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులతో కలిసి సర్కిల్-1 పరిధిలో 54వ డివిజన్‌లోని మీలాబ్ హోటల్ ముందు ఉన్న కొండ ప్రాంతంలో పర్యటిస్తూ కొండ ప్రాంత వాసులు నివాసం ఉంటున్న ఇళ్ళను పరిశీలించి కొండచరియలు పడేటట్లు ఉండటం గమనించారు. అక్కడ నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించి వారికి రాజరాజేశ్వరీ పేటలో గృహాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. రాంగోపాల్ సత్రం వీధి, పంజా సెంటర్ పలు వీధులు మరియు కొండ ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ విధానం మరియు స్థానికంగా ఉన్న సమస్యలను పర్యవేక్షించి అధికారులకు

పలు సూచనలు చేసినారు. తదుపరి ముసాఫీర్ షాదీఖానా ముందు ఉన్న స్థలంలో ఫుడ్ కోర్ట్‌ను ఏర్పాటు చేసే విధంగా అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ముసాఫీర్ షాదీఖానా ముందు ఇళ్ళ ప్రక్కన గల కొత్తగా కడుతున్న డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ అర్షద్ అకీబ్, జోనల్ కమిషనర్- 1 డా.రవిచంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణ మూర్తి పాల్గొన్నారు.

అమెరికన్ ఆంకాలజీలో అరుదైన కేన్సర్‌కు చికిత్స

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: నగరంలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ నందు అత్యంత అరుదైన క్యాన్సర్ లియోమియోసార్కోమాకు విజయవంతంగా చికిత్స అందించినట్లు హాస్పటల్ వైద్యులు డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. నగరంలోని హాస్పటల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. లియోమియోసార్కోమా లేదనా ఎల్‌ఎంఎస్ అనేది మృదువైన కండరాలలో పెరిగే అరుదైన క్యాన్సర్ అన్నారు. ఈమృదువైన కండరాలు శరీరంలోని ప్రేగులు, కడుపు, మూత్రాశయం, రక్తనాళాలతో సహా శరీరంలోని బోలు అవయవాలలో ఉంటాయన్నారు. ఆడవారిలో గర్భాశయంలో కూడా ఈమృదువైన కండరం ఉంటుందన్నారు. 61 సంవత్సరాల పురుషులు ఈఅరుదైన లియోమియోసార్కోమాతో బాధపడుతూ తమ వద్దకు వచ్చారని అతెలిపారు. అతనికి ఊపిరితిత్తుల సమస్య కూడా ఉందని వైద్య పరీక్షల్లో గుర్తించినట్లు తెలిపారు. రోగికి నాలుగు అంచెల కీయోథెరపీ చికిత్సతో పాటు అన్ని వైద్య పరీక్షలను నిర్వహించి వైద్యం అందించినట్లు తెలిపారు. కీమో థెరపీతో పాటు అవసరమైన విధంగా శస్త్ర చికిత్స కూడా చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. క్యాన్సర్ చికిత్సలో ఖచ్చితమైన వైద్యం అందించడంలో అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ ముందుంటుందని తెలిపారు. తమ హాస్పటల్‌లోని వైద్య సిబ్బంది వలనే సాధ్యమైందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.